GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శుక్రవారం- డిసెంబర్ 27-2024 పేజీలు : 3

రాజన్న హుండీలో నగదు చోరీ..

వరుస వివాదాలతో ఉద్యోగులు..

టీ.మీడియా, డిసెంబర్26,వేములవాడ: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయంలో వరస వివాదాలతో వార్తల్లో నిలుస్తున్న రాజన్న క్షేత్రం.. వేములవాడ రాజన్న ఉద్యోగులు.. కోరిన కోరికలు తీర్చే కోడె ముక్కుల రాజన్న క్షేత్రంలో ఎస్పీఎఫ్ సిబ్బంది పర్యవేక్షణ, ఆలయ ఉద్యోగుల పనితీరుపై అనేక అనుమానాలకు తావిస్తోంది.. ముక్కంటి దేవాలయంలో భద్రత కరువవుతుందా..? సిబ్బంది పర్యవేక్షణ కొరబడుతుందా..? వరస సంఘటనలతో అది నిజమనేలా ఉద్యోగుల చర్యలు అలాగే కనిపిస్తున్నాయి. మైనర్ పిల్లలు గత నాలుగైదు రోజులుగా దేవాలయంలో చోరీలకు పాల్పడుతుంటే ఉద్యోగులు గుర్తించకపోవడంలో డొల్లతనమే నిదర్శనం.. గత బుధవారం రోజున ముగ్గురు మైనర్ బాలుర్లు దేవాలయంలో ప్రవేశించి హుండీలలో చేతులు దూర్చి దొంగలిస్తూ ఉంటే సిబ్బంది గమనించి పట్టుకొని బ్లూ స్కాట్ సిబ్బందికి సమాచారం అందించారు.దొంగలించిన నగదు2,800 ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఎన్ని రోజులుగా ఇలా దొంగతనాలకు పాల్పడుతున్నారని వివరాలు ఆరా తీయగా గత ఆదివారం రోజున నుండి హుండీలలో 7000 రూపాయల నగదు దొంగలించినట్లుగా మైనర్లు పోలీసులకు తెలిపారు. విధి నిర్వహణలో దేవాలయ ఉద్యోగులు, ఎస్పీఎఫ్ సిబ్బంది

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ కన్నుమూత

ఎయిమ్స్‌కు ప్రముఖులు

టీ.మీడియా, డిసెంబర్26,ఢిల్లీ : : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. అస్వస్థతతో గురువారం సాయంత్రం దిల్లీ ఎయిమ్స్?లో చేరిన ఆయనకు అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు ఎయిమ్స్? ప్రకటన విడుదల చేసిందిపలువురు ప్రముఖులు ఎయిమ్స్‌కు చేరుకుంటున్నారు. ఇప్పటికే బీజేనేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఎయిమ్స్?కు చేరుకున్నారు.

'పార్టీలకు అతీతంగా అభిమానం పొందారు'

"మాజీ ప్రధాన మంత్రి, ఆర్థికవేత్త శ్రీ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు. దూరదృష్టి గల రాజనీతిజ్ఞుడు, భారత రాజకీయాలలో నిష్ణాతుడు, ప్రజా సేవలో తన విశేషమైన కెరీర్‌లో, ఆయన అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారు. పార్టీలకు అతీతంగా ఆయన నాయకత్వం అభిమానాన్ని, గౌరవాన్ని పొందింది. శ్రీ మన్మోహన్ సింగ్ వారసత్వం దేశ నిర్మాణ సాధనలో తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఆయన కుటుంబసభ్యులకు, స్నేహితులకు, అభిమానులకు నా హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి."

-జేపీ నడ్డా, బీజేపీ నేత, కేంద్ర మంత్రి

ఎప్పటికీ గుర్తుండిపోతారు

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణవార్త విని నేను చాలా బాధపడ్డాను. ఆయన కుటుంబ సభ్యులకు, ప్రియమైన వారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. మా జాతికి మీరు చేసిన సేవకు ధన్యవాదాలు. మీ ఆర్థిక విప్లవానికి మీరు ఎప్పటికీ గుర్తుండిపోతారు. దేశానికి మీరు ప్రగతిశీల

మిగతా 3లో

8న ఎపికి ప్రధాని మోదీ

-కూటమి ప్రభుత్వ ఏర్పాటైన తర్వాత తొలి టూర్

-రూ.85 వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్ లకు శంకుస్థాపన

టీ.మీడియా, డిసెంబర్26,వెలగపూడి :ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక్కసారి కూడా రాష్ట్రానికి రాలేదు. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన లేదు. తాజాగా దానికి ముహూర్తం ఫిక్స్ అయింది. నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటన ఖరారైంది. వచ్చే ఏడాది అంటే 2025 జనవరి 8న ఏపీకి రానున్నారు.

రూ.85 వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన

ఉత్తరాంధ్రలో పర్యటించనున్న మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పర్యటనలో రూ.85 వేల కోట్ల విలువైన పనులకు భూమి పూజ చేయనున్నారు. విశాఖ రైల్వే జోన్‌తో సహా అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టీపీసీకి శంకుస్థాపన చేయనున్నారు. దీంతో పాటు నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్, ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌తో సహా మరెన్నో తదితర నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు.ఈ ప్రాజెక్టుల ఎంతో మంది ఉపాధి అవకాశాలు పొందనున్నారు. దీని ద్వారా దాదాపు 25 వేల మందికి ప్రత్యక్షంగానూ, మరో 40 వేల మందికి పరోక్షంగానూ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి మోదీ రాష్ట్రానికి రానుండటంతో మంత్రి నారా లోకేష్ సహా ఎంపీ సీఎం రమేశ్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.జనవరి 8న జరగబోయే ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారు.

నో బెనిఫిట్ షోస్

- సినీ ప్రముఖులకు తేల్చి చెప్పిన సీఎం

-శాంతిభద్రతల విషయంలో రాజీ ప్రసక్తే లేదు

టీ.మీడియా, డిసెంబర్26, హైదరాబాద్ బ్యూరో :

ఇకపై బెనిఫిట్? షోలు ఉండవని సీఎం రేవంత్? రెడ్డి సినీ ప్రముఖులకు తేల్చి చెప్పారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంటుందన్నారు. అభిమానుల్ని కంట్రోల్? చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలన్నారు.ఆలయ పర్యటకం, ఎకో టూరిజంను ప్రచారం చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్?మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలని కోరారు. ఇకపై బౌన్సర్లపై సీరియస్?గా ఉంటామని హెచ్చరించారు. హైదరాబాద్?లోని బంజారాహిల్స్?లోని కమాండ్? కంట్రోల్? కేంద్రంగా ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి పాల్గొన్నారు. ఎఫ్?డీసీ ఛైర్మన్? దిల్? రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సినీ ప్రముఖులు సీఎంతో సమావేశమయ్యారు.సినీ పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం : సినీ పరిశ్రమలో సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. టికెట్? ధరలు, బెనిఫిట్? షోలపై చర్చించి నిర్ణయించాలని సీఎం రేవంత్? రెడ్డి

సూచించారు. అలాగే సినీ పరిశ్రమ సమస్యలపై చర్చించి నిర్ణయించాలన్నారు. సినీ పరిశ్రమ తరపున సీఎంకు తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి వినతి పత్రం అందించింది.మీడియాతో మాట్లాడిన ఎఫ్?డీసీ ఛైర్మన్? దిల్? రాజు : హైదరాబాద్?ను సినీ పరిశ్రమకు అంతర్జాతీయ హబ్?గా చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎఫ్?డీసీ ఛైర్మన్? దిల్? రాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సినీ పరిశ్రమకు మధ్య గ్యాప్? ఉందనే అపోహలున్నాయన్నారు. సినీ పరిశ్రమ అంశాలను తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తెచ్చామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమను ప్రపంచవ్యాప్తంగా చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలుగు సినీ పరిశ్రమ అంశాలను మరోసారి భేటీలో చర్చిస్తామన్నారు. టికెట్? ధరలు, బెనిఫిట్? షోలు అనేవి చిన్న విషయాలని దిల్? రాజు పేర్కొన్నారు. ఎఫ్?డీసీ ఆధ్వర్యంలో సీఎంతో భేటీ జరిగిందన్నారు.తెలుగు సినిమాలకు జాతీయ స్థాయిలో స్పందన వస్తోందని ఎఫ్?డీసీ ఛైర్మన్? దిల్? రాజు తెలిపారు. తెలుగు సినిమాను ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలని రేవంత్? రెడ్డి చెప్పారని వివరించారు. సినీ పరిశ్రమ, ప్రభుత్వం కలిసి పని చేయాలని రేవంత్? రెడ్డి చెప్పారన్నారు. హైదరాబాద్?లో హాలీవుడ్? చిత్రీకరణలు జరిగేందుకు సలహాలు కోరారన్నారు. చిత్రీకరణలకు ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్ల గురించి అడిగారని దిల్? రాజు చెప్పారు. ఎఫ్?డీసీలో చర్చించి తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు ఇస్తామని దిల్? రాజు వెల్లడించారు.

సీఎంతో మాట్లాడిన సినీ ప్రముఖులు

ప్రపంచ సినిమా రాజధాని కావాలి ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదిగిందని సీఎంతో సినీ హీరో నాగార్జున తెలిపారు. హైదరాబాద్? ప్రపంచ సినిమా రాజధాని కావాలనేది మా కోరిక అని చెప్పారు. యూనివర్సల్? లెవల్?లో స్టూడియో సెటప్?లు ఉండాలన్నారు. సీఎంతో దర్శకుడు త్రివిక్రమ్? మాట్లాడుతూ.. మర్రి చిన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్?కు వచ్చిందని గుర్తు చేశారు. అంతర్జాతీయ ఫిల్మ్? ఫెస్టివల్? జరగాలి అందరూ సీఎంలు సినీ పరిశ్రమను బాగానే చూసుకున్నారని దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సినీ పరిశ్రమను బాగా చూసుకుంటోందన్నారు. హైదరాబాద్?లో అంతర్జాతీయ ఫిల్మ్? ఫెస్టివల్? నిర్వహించాలని కోరుతున్నామని రాఘవేంద్రరావు సీఎం రేవంత్? రెడ్డికి సూచించారు.

పెండింగ్ ట్రాఫిక్ చలానాలపై రాయితీ లేదు

ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్

టీ.మీడియా, డిసెంబర్26, హైదరాబాద్ బ్యూరో :

పెండింగ్?లో ట్రాఫిక్ చలానాలను డిస్కౌంట్ మళ్లీ వచ్చిందంటూ వస్తున్న వార్తలు ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో డిస్కౌంట్ ఇచ్చిన విధంగానే మళ్లీ ఆఫర్ ఇచ్చినట్లు వార్త సర్క్యులేట్ అవుతోంది. ఇందులో కార్లపై 60శాతం వరకు, ద్విచక్ర వాహనాలపై 60 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నట్లుగా ఉంది. వచ్చే నెల 10 వరకు ఆఫర్ ఉందని అందులో ఉంది. చాలామంది తమకొచ్చిన మెసేజ్?లు చూసి ఈ న్యూస్ నిజమేనని నమ్మారు కూడా.

ఎలాంటి రాయితీ లేదు

అయితే ట్రాఫిక్ విభాగం ఈ మెసేజ్?లపై స్పందించింది. తాము ఎలాంటి రాయితీ ప్రకటించలేదని స్పష్టం చేసింది. పెండింగ్ ట్రాఫిక్ చలానాలపై ఎలాంటి రాయితీ ఇవ్వలేదని, వాహనదారులు ఎవరూ నమ్మవద్దని ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ తరహా తప్పుడు ప్రచారాలు చేసిన వారి పై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. డిసౌంట్లకు సంబంధించి అధికారిక సమాచారాన్ని ట్రాఫిక్ విభాగం నిర్వహిస్తున్న %వఎష్ట్రుశ్రీశ్రీఖ్.ంజూశ్రీశ్రీఱఎవ.స్త్రశీఱ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా మాత్రమే తెలుసుకునే వీలుంటుందన్నారు. ఎవరికైనా అనుమానాలుంటే హెల్ప్‌లైన్ నెంబర్లు 040 27852772, 27852721 కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని విశ్వప్రసాద్ తెలిపారు.హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు గత ఏడాది డిసెంబర్?లో రాయితీ ఆఫర్ ఇచ్చారు. డిసెంబర్ 2023లో ప్రకటించిన ఆఫర్ ఈ ఏడాది ఫిబ్రవరి 15న ముగిసింది. అంతకుముందు 2022లో కూడా ఇలా ఆఫర్ ఇచ్చారు.

ముసురులో జంట నగరాలు

పలు ప్రాంతాలలో వానలు

టీ.మీడియా, డిసెంబర్26,హైదరాబాద్ :

అల్పపీడనం ప్రభావం హైదరాబాద్ తోపాటు తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం చల్లబడింది. ఇక, హైదరాబాద్ నగరంలో గురువారం ఉదయం నుంచి ముసురేసింది. నగరంలోని చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది.దీంతో హైదరాబాద్ నగర వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం నగరంలోని ఏదో ఒక ప్రాంతంలో కురుస్తూ ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సికింద్రాబాద్, తిరుమలగిరి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట,

మిగతా 3లో

ఎన్నికల సంఘంపై నమ్మకం పోతోంది

- మోదీ సర్కారే కారణం

-కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

టీ మీడియా, డిసెంబర్ 26,బెళగావి:

మహాత్మాగాంధీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ అత్యున్నత నిర్ణాయక మండలి అయిన వర్కింగ్ కమిటీ కర్ణాటక బెళగావిలో ప్రత్యేకంగా సమావేశమైంది. బెళగావిలో జరిగిన కార్యక్రమంలోనే మహాత్మాగాంధీ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించగా అదేచోట నవ సత్యాగ్రహ భైఠక్ పేరుతో తాజా సమావేశాన్ని ఆ పార్టీ అధినాయకత్వం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, ఇతర సీనియర్ నేతలు హాజరయ్యారు. అనారోగ్యం కారణంగా సోనియా గాంధీ ఈ సమావేశానికి రాలేదు. వీడియో రూపంలో తన సందేశాన్ని పంపారు. వచ్చే ఏడాది రాజకీయంగా, ఎన్నికల పరంగా అనుసరించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమాలోచనలు జరిపింది.

'ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం పోతోంది'

సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఉద్దేశించి ప్రారంభ ఉపన్యాసం చేసిన ఖర్గే– రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌పై ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. అమిత్ షా అంబేడ్కర్‌ను అవమానించేలా మాట్లాడినప్పటికీ ప్రధాని మోదీ, ఆయన ప్రభుత్వం తప్పును ఒప్పుకునే స్థితిలో లేరని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత గౌరవం కోసం పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. రాజ్యాంగ సంస్థలను సైతం మోదీ సర్కారు నియంత్రిస్తోందని ఆరోపించిన ఖర్గే, అందుకు ఎన్నికల సంఘమే ఉదాహరణ అని పేర్కొన్నారు. మోదీ సర్కార్ వైఖరి కారణంగా ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోందని ఖర్గే ఆరోపించారు.

కష్టపడడం మాత్రమే సరిపోదు : ఖర్గే

ఓటరు జాబితాలో పేర్లు ఇష్టారీతిన తొలగించడం, చేర్చడం., పోలింగ్ శాతం ఒక్కసారిగా పెంచడం వంటి అనేక ప్రశ్నలకు ఈసీ సంతృప్తికరమైన సమాధానం చెప్పడం లేదని మల్లికార్జున ఖర్గే విమర్శించారు. 2025లో పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్న ఖర్గే పార్టీపరంగా ఖాళీలన్నింటినీ భర్తీచేస్తామని ప్రకటించారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసేవారిని గుర్తిస్తామన్న ఆయన వారికి సముచిత ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. కష్టపడి పనిచేయడం మాత్రమే సరిపోదన్న ఖర్గే సమయానుకూలంగా నిర్మాణాత్మక వ్యూహరచన, దిశానిర్దేశం కూడా అవసరమేనని పేర్కొన్నారు.

గాంధీ హంతకులను కీర్తించారు : సోనియా గాంధీ

సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఉద్దేశించి సందేశం పంపిన మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, మహాత్మాగాంధీ ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. కానీ

కేంద్రంలో అధికారంలో ఉన్నవారు మహాత్ముడి వారసత్వం, సిద్ధాంతాలను ప్రమాదంలో పడేశారని ఆమె ఆరోపించారు. వాటిని పరిరక్షించేందుకు కాంగ్రెస్ శ్రేణులంతా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఆర్?ఎస్?ఎస్ వంటి సంస్థలు దేశ స్వాతంత్ర్యం కోసం ఏనాడూ పోరాడలేదన్న ఆమె మహాత్మాగాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని పేర్కొన్నారు. ఆయా సంస్థలు అప్పటి వాతావరణాన్ని కలుషితం చేయడం వల్లే గాంధీజీ హత్యకు దారితీసిందన్నారు. పైగా గాంధీ హంతకులను కీర్తించారని విమర్శించారు. ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు పార్టీ సంస్థాగతంగా బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

కామారెడ్డి జిల్లాలో విషాదం

కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్, ఎస్సై మృతి

టీ.మీడియా, డిసెంబర్26కామారెడ్డి

:జిల్లా భిక్కనూరు మండలంలో పనిచేస్తున్న ఎస్సై సాయికుమార్, బీబీపేటలో కానిస్టేబుల్ శ్రుతితోపాటు బీబీపేట మండలానికి చెందిన కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. వీరు ముగ్గురు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలోని 44వ నంబరు జాతీయ రహదారిపై అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు సమీపంలో కానిస్టేబుల్ శ్రుతి, నిఖిల్ ఫోన్లతోపాటు ఎస్సై కారు లభ్యం కావడం, చెరువు వద్ద చెప్పులు ఉండడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసు అధికారులు అనుమానించారు. దీంతో బుధవారం రాత్రి గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది చెరువులో మృతదేహాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.బుధవారం అర్ధరాత్రి సమయంలో కానిస్టేబుల్ శ్రుతి, యువకుడు నిఖిల్ మృతదేహాలు లభ్యమయ్యాయి. గల్లంతైన ఎస్సై సాయికుమార్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టగా ఇవాళ ఉదయం అతని మృతదేహం లభ్యమైంది. బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి భిక్కనూరు ఎస్సై సాయికుమార్ ఫోన్ స్విచ్‌ఆఫ్ రావడంతో పోలీసులు ఆయన కోసం ఆరా తీయడం ప్రారంభించారు. బీబీపేట ఠాణాలో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రుతి కూడా బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్లు స్టేషన్?లో చెప్పి బయటికి వచ్చారు. మధ్యాహ్నమైనా తమ కుమార్తె ఇంటికి రాకపోవడంతో కానిస్టేబుల్ శ్రుతి తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు.

శ్రుతి ఫోన్? సిగ్నల్ ఆధారంగా ఆచూకీ పోలీసు స్టేషన్? నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు పోలీసులు సమాచారం ఇవ్వడంతో ఆందోళనకు గురైన శ్రుతి తల్లిదండ్రులు వెంటనే అధికారులను సంప్రదించారు. ఆమె ఫోన్? సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు పోలీసులు గుర్తించగా.. హుటాహుటిన ఘటనా స్థలానికి

ప్రభుత్వ న్యాయవాది కి ఆత్మీయ సత్కారం

టీ మీడియా,డిసెంబర్ 26,గోదావరిఖని :

గోదావరిఖని మార్కండేయ కాలనీ ప్రాంతానికి చెందిన, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ లీగల్ అడ్వైజర్ సీనియర్ న్యాయవాది భాగవతుల శంతన్ కుమార్,ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన సందర్భంగా.. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్.సురభి శ్రీధర్ ఆధ్వర్యంలో శంతనన్ కుమార్ కు,సంస్థ గౌరవ అధ్యక్షులు పెద్దంపేట్ శంకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఎలిని కిషన్ రావు,గౌర సలహాదారులు కె. రాజేందర్,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వేముల రమేష్ ఆత్మీయ సత్కారం నిర్వహించి జ్ఞాపికను అందించారు.అనంతరం వారు మాట్లాడారు.వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ లీగల్ అడ్వైజర్ శంతనన్ కుమార్ ప్రభుత్వం న్యాయవాదిగా నియమితులు కావడం ఆనందంగా ఉందన్నారు. తమ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలలో న్యాయవ్యవస్థ తోడైంది అని.నిరుపేదలకు ఏదైనా సమస్య వస్తే వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వ పక్షాన మాట్లాడే వ్యక్తి తమ సంస్థ లీగల్ అడ్వైజర్ ఉండడం సంతోషంగా ఉంది అన్నారు.గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ స్థానం,లేబర్, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ కోర్ట్ కు అదనపు గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించడం జరిగిందని ఈయన న్యాయ స్థానం పరిధిలోని ప్రభుత్వం తరపున కేసులను వాదించనున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగునూరి రవి కుమార్,బేజుగాం సతీష్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

చలో నల్గొండ గోడ పత్రికలు విడుదల

టీ మీడియా, డిసెంబర్ 26, వనపర్తి బ్యూరో :

ఈనెల 28 నుండి 30 వరకు నల్గొండ పట్టణంలో జరిగే టీఎస్ యుటిఎఫ్ ఆరవ విద్యా వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం వనపర్తి పాలిటెక్నిక్ ఆవరణంలో జిల్లా నాయకులు గోడపత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్,డి. కృష్ణయ్య మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఈ మహాసభల్లో విద్యారంగా ప్రతిష్టత కోసం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం, బలోపేతం కోసం చర్చించనునట్లు వారున్నారు. మహాసభలకు హాజరై ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు ఓడి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.అధిక సంఖ్యలో తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో టి ఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు కూడా బి.వెంకటేష్ ,హామీద్,పి.శ్రీనివాస్ గౌడ్,టి. తిమ్మప్ప లక్ష్మణ్ నాయక్,బక్కన్న, సూరయ్య, అయోధ్య రాములు,జి కృష్ణ , నరసింహ,జే.గంగన్న, అక్బర్, గోపాల్,టీకే ప్రవీణ్, చిన్నస్వామి, అర్జున్ , రాములు తదితరులు పాల్గొన్నారు.

పాఠకుల అభిరుచికి నిలయం బుక్ ఫేయిర్

టీ మీడియా, డిసెంబర్ 26, వనపర్తి బ్యూరో :

పుస్తక ప్రియుల అభిరుచికి నిలయం హైద్రాబాద్ బుక్ ఫెయిర్ అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా సాహితీ కళావేదిక ప్రతినిధులు గురువారం హైద్రాబాద్ లో గత రెండు వారాలుగా జరుగుతున్న 37వ బుక్ ఫెయిర్ ను సందర్శించారు.మూడు వందలకు పైగా ఉన్న బుక్ స్టాల్స్ లలో వైవిధ్యమైన కొన్ని లక్షల పుస్తకాలు ప్రదర్శనకు పెట్టడం అభినందనీయం అని ఆయన కొనియాడారు. ఇక్కడి సందర్శకులను చూస్తుంటే పాఠకుల సంఖ్య ఏ మాత్రం తగ్గలేదని తెలుస్తుంది అన్నారు.ప్రతీ జిల్లాలో బుక్ ఫెయిర్స్ నిర్వహించాలని, అందుకు వనపర్తి జిల్లాలో కూడా నిర్వహించడానికి తాము కొన్ని ప్రచురణ సంస్థలను కోరామని శంకర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కళా వేదిక ప్రతినిధులు సూర చంద్ర శేఖర్, శ్రీనివాస్, బైరోజు చంద్ర శేఖర్,ప్రవీణ్,డా.శ్యాం సుందర్,భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న జిల్లెల

టీ మీడియా, డిసెంబర్ 26, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో అర్.జి. గార్డెన్ లో నాగేంద్రం కూతురు వివాహ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .చిన్నారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నందిమల్ల యాదయ్య, చీర్ల జనార్దన్, కోళ్ల వెంకటేష్, రాగి వేణు, బాబా, భాస్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల అభిష్టమే తుది నిర్ణయం

-మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్

టీ మీడియా, డిసెంబర్ 26, వనపర్తి బ్యూరో :

జంగమాయపల్లి– బలిజపల్లి జంట గ్రామాలను మండల కేంద్రంగా మార్చేందుకు నివేదికలు పంపిన ఎమ్మెల్యే మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బలిజపల్లి గ్రామ ప్రజల అభిష్టం మేరకు గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీ గానే ఉంచుతూ ఇదే క్రమంలో జంగమయ్యపల్లి– బలిజపల్లి గ్రామాలను మండల కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వానికి నివేదికలను సమర్పించిన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.బలిజపల్లి జంగమయ్యపల్లి జంట గ్రామాలను ఒకటి చేస్తూ మేజర్ గ్రామపంచాయతీని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న ప్రబోజల్స్ కు బలిజపల్లి గ్రామ ప్రజలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేయడంతో బలిజపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీ గానే ఉంచుతూ జంగమాయపల్లి – బలిజపల్లి జంటల గ్రామాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకోబడినట్లు ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అభిప్రాయాలను గౌరవిస్తుందని గ్రామస్తుల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని ఇట్టి నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

టీ మీడియా, డిసెంబర్ 26, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో గాంధీనగర్ 20 వ వార్డుకు చెందిన వడ్డేటి రవి బుధవారం మరణించడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. నాయకులు వార్డు నాయకులు అందరూ కలిసి మరణించిన వడ్డేటి రవి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ డీకే అరుణ పర్యటన

టీ మీడియా, డిసెంబర్ 26 ,నర్వ

: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధే. కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. దేశవ్యాప్తంగా నీతి అయోగ్ క్రింద 500 మండలాల ఎంపిక..తెలంగాణ రాష్ట్రంలో మూడు జిల్లాల్లో 10 మండలాల ఎంపిక.

దేశంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడు గ్రామాన్ని కేంద్రమంత్రి తో పాటు ఎంపీ డీకే అరుణ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నారాయణపేట జిల్లా కలెక్టర్సిక్తాపట్నాయక్సందర్శించారు. గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న వివిధ సంక్షేమ పథకాలను తనిఖీ చేశారు. నీతి అయోగ్ అస్పిరేషనల్ కార్యక్రమం ద్వారా సంపూర్ణ అభియాన్ కింద అత్యంత వెనుకబడిన ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2018 లో 112 జిల్లాలను గుర్తించగా తెలంగాణ రాష్ట్రంలో మూడు జిల్లాలలో పది మండలాలను గుర్తించడం జరిగిందన్నారు కేంద్ర ప్రభుత్వం పథకాల తో అభివృద్ధి చేసేందుకు సంపూర్ణ అభియాన్ కింద నర్వ మండలం ఎంపిక కావడం జరిగింది ఇందులో భాగంగా రాయికోడు గ్రామంలో 6 విభాగాల్లో మూడు నెలల పాటు వివిధ కార్యక్రమాలను అమలు చేయడం వాటి ఫలితాలు ఏ విధంగా ఉన్నాయని పరిశీలించడం జరిగింది అన్నారు ముఖ్యంగా అంగన్వాడి కేంద్రం, గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టిక ఆహారం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భోజన వసతి...గ్రామాల్లో ప్రజలకు అందుతున్న వైద్యం వ్యవసాయం తాగునీరు తదితర వాటిపై కేంద్రమంత్రి పరిశీలించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు గ్రామస్థాయిలో మంచి ఫలితాలు వస్తున్నాయా లేదా అని కేంద్ర మంత్రులు పర్యటించి అక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇంకా పేదరికంలో ఉన్న ప్రాంతాలను అభివృద్ధి పరచడం జరుగుతుందన్నారు. నీతి అయోగ్ ద్వారా గుర్తించిన ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ సహకారం ఎలా ఉంది రాబోయే రోజుల్లో ఇంకా ఈ కార్యక్రమాన్ని విస్తృత పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అభివృద్ధి చెందిన ప్రాంతాలకు దీటుగా నీతి అయోగ్ ద్వారా ఎంపికైన ప్రాంతాలను కూడా అభివృద్ధి పరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేంద్ర మంత్రి వెంట అదనపు కలెక్టర్ బెన్సాలోమ్, ట్రైన్ కలెక్టర్ గరిమా, డిఎస్పి లింగయ్య జిల్లా శాఖల అధికారులు మండల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఉన్న షాదీఖానా

- వినియోగంలో తీసుకురావాలి

టీ మీడియా, డిసెంబర్ 26, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూపాయలు 2 కోట్ల 80 లక్షలతో అత్యాధునిక హంగులతో అన్ని సౌకర్యాలతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అన్ని వసతులతో 70 ఫీట్ల వెడల్పు 130 ఫీట్ల పొడవుతో గ్రౌండ్ ఫ్లోర్ , ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం జరిగింది. పేద ముస్లింల సంక్షేమం కోసం వారికి సకల సౌకర్యాలతో శుభకార్యాలు నిర్వహించే విధంగా భవిష్యత్తురాలకు అందుబాటులో ఉండే విధంగా దూర దృష్టితో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించారు. గత సంవత్సరం సెప్టెంబర్ 29న రోజున అప్పటి మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవం చేసి సంవత్సర కాలం కావస్తున్న అట్టి షాదిఖానా పేద ప్రజలకు అందుబాటులో తీసుకు రాకపోవడం చాలా బాధాకరం. ప్రజాధనం కోట్ల రూపాయలు వెచ్చించి పేద ప్రజల సౌకర్యం దృష్టిలో ఉంచుకొని నిర్మించిన షాదీ ఖానాను కేవలం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి ఎక్కడ పేరు వస్తుందని భయంతో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దానిని ఉపయోగంలోకి తీసుకురాకుండా నిరుపయోగంగా ఉంచింది. ప్రజల సౌకర్యం కొరకు రాజకీయాలను పక్కనపెట్టి అట్టి షాదీఖానాను ప్రజలకు అందుబాటులోకి తెస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. షాది ఖానా నిరుపయోగంగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. దయచేసి ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని షాదిఖానా ను వినియోగంలోకి తీసుకొని రావాలని డిమాండ్ చేశారు.

మృతి దేహానికి నివాళులు లర్పించిన

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 26, వనపర్తి బ్యూరో :

శ్రీరంగాపూర్ మండల్ షేర్ పల్లి గ్రామంలో బీచుపల్లి గౌడ్ తెల్లవారుజామున మూడు గంటలకు సమయంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డికి తెలియ జేయగానే గురువారం షేర్ పల్లి గ్రామానికి వచ్చి మృతిని దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్, మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, కంబాలాపూర్ మాజీ ఎంపీటీసీ ఎల్ల స్వామి, సేరిపల్లె మాజీ ఎంపీటీసీ కురుమన్న, చీర్ల నాగరాజు, ఈశ్వరయ్య, పోచమోని రాముడు, చీర్ల వెంకటేశ్ సాగర్, కంబల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

పట్నం నరేందర్ రెడ్డికి ఐజీ వార్నింగ్

టీ.మీడియా, డిసెంబర్26,వికారాబాద్

:జిల్లా లగచర్ల ఘటనలో నిందితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి బెయిల్‌ను రద్దు చేయమని కోర్టును కోరుతామని ఐజీ సత్యనారాయణ అన్నారు. షరతులతో కూడిన బెయిల్‌పై ఉన్న ఆయన ప్రెస్ మీట్ పెట్టడంపై ఐజీ అభ్యంతరం వ్యక్తం చేశారు. కండిషన్ బెయిల్‌పై బయట ఉండి, ప్రెస్ మీట్ పెట్టడం నిబంధనలు ఉల్లంఘించడమే అన్నారు.ఈ క్రమంలో ఆయన బెయిల్ రద్దు చేయాలని కోర్టును కోరుతామన్నారు. కేసు విచారణ కొనసాగుతోందని, ఇలాంటి సమయంలో ఆయన వ్యాఖ్యలు విచారణను ప్రభావితం చేసేలా ఉన్నాయన్నారు. లగచర్ల ఘటన జరిగిన రోజున 230 మంది పోలీసులతో భద్రతను ఏర్పాటు చేశామని, కాబట్టి ఇందులో పోలీసుల వైఫల్యం ఉందని చెప్పడం సరికాదన్నారు. కలెక్టర్ మీద దాడి చేసినందుకే నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు.పోలీసులు కొట్టినట్లుగా వచ్చిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు.పట్నం నరేందర్ రెడ్డిని ఫార్మా భూసేకరణకు సంబంధించిన అంశంలో అరెస్ట్ చేయలేదని, కలెక్టర్ మీద దాడి కేసులో అరెస్ట్ చేశామన్నారు. అనుమానితులను తాము మూడు విడతల్లో అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ ఘటనతో సంబంధం లేని వారిని తాము వదిలేశామన్నారు.పట్నం నరేందర్ రెడ్డి ప్రెస్ మీట్‌లో అవాస్తవాలు చెప్పడం సరికాదన్నారు.ఏ ప్రభుత్వం కూడా రైతుకు బేడీలు వేయమని చెప్పదని, నిందితుడు సురేశ్ వాయిస్ రికార్డ్ తమ వద్ద ఉందన్నారు. దాడి ఘటనను ప్లాన్ చేసింది అతనే అన్నారు. సమయం వచ్చినప్పుడు బయటపెడతామని వెల్లడించారు. పట్నం నరేందర్ రెడ్డి తన ఫోన్ పాస్‌వర్డ్‌ను చెప్పడం లేదన్నారు. నరేందర్ రెడ్డి, సురేశ్ ఈ కేసులో విచారణకు సహకరించడం లేదన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు

టీ.మీడియా, డిసెంబర్26,హుస్నాబాద్ : హుస్నాబాద్ పట్టణంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం ఉదయం మార్నింగ్ వాక్ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి పట్టణంలో పలు విధులుగా గుండా పాదయాత్ర గా వెళ్తూ ప్రజలతో ముచ్చటించారు. పట్టణంలో ప్రధాన రోడ్డు పనులు నాళ పనులు పరిశీలించారు. హుస్నాబాద్ పట్టణంలో రెనోవేశన్ అవుతున్న బస్ స్టాఫ్ ను పరిశీలించారు. బస్ స్టాండ్ లో ప్రయాణికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు కొత్త రూట్లలో బస్సులు కల్పించాలని కోరారు. మరిన్ని బస్సులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

సిద్ధేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్ధేశ్వర స్వామి ఆలయం వద్దకు పాదయాత్ర గా రుద్రకవచాన్ని తీసుకుపోయరు. అనంతరం సిద్ధేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రుద్రకవచాన్ని స్వామి వారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ చిత్తారి పద్మ రవీందర్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిలమ్మకు మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ

టీ.మీడియా, డిసెంబర్26,మల్హార్ రావు :

మండలంలోని గాదంపల్లి గ్రామానికి చెందిన మండల నిలమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్ బాబు తెలుకొని పరామర్శించి,అధైర్య పడవొద్దు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ రాష్ట్ర చైర్మన్ ప్రలాస్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొ%శీ%డయ్య,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య,యూత్ అధ్యక్షుడు గడ్డం క్రా%శీ%తి, కాగ్రెస్ నాయకులు బండారి నర్సింగ్ రావు,చీమల సందీప్,విలాస్ రావు,మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,నర్సన్న,సుధాకర్ రావు,విష్ణువర్ధన్ రెడ్డి,శ్యాం,సుమన్,మంత్రి రాజ సమ్మయ్య,సతీష్,రాజేష్,కుమార్ పాల్గొన్నారు.

ముగిసిన ఉప రాష్ట్రపతి పర్యటన

టీ.మీడియా, డిసెంబర్26,హైదరాబాద్ :

తెలంగాణలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పర్యటన నేటితో ముగిసింది. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్, ఉపరాష్ట్రపతి సతీమణి సుదేష్ ధన్కర్ లకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ప్రోటోకాల్ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకట్రావు, రాష్ట్ర డిజిపి జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, తదితరులు వీడ్కోలు పలికారు. కాగా బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్న ఉప రాష్ట్రపతి దంపతుల రెండు రోజుల పర్యటనను ముగించుకొని తిరిగి ఢిల్లీకి ప్రయాణమయ్యారు.

మాజీ ప్రధాని మన్మోసింగ్

మార్పులుతీసుకువచ్చారు."

రాబర్ట్? వాద్రా, కాంగ్రెస్ నేత

మన్మోహన్ సింగ్ అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహా రావు ప్రధానిగా ఉన్న సమయంలో, ఆర్థిక మంత్రిగా పని చేశారు మన్మోహన్ సింగ్. ఆ సమయంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణల్లో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్? వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ప్రపంచానికి భారత్? ఆర్థిక వ్యవస్థను ఓపెన్ చేశారు. యూపీఏ ప్రభుత్వంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా సేవలందించారు. ఆయన హయాంలో ఆర్థిక పరంగా భారత్? మంచి విజయాలు సాధించింది. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో మన్మోహన్ సింగ్ ఒకరిగా నిలిచారు.

జాతీయ మహాసభల కొరకు విరాళాల సేకరణ

ఎఅఖిల భారత దళిత హక్కుల ఉద్యమం

టీ మీడియా, డిసెంబర్ 26, రామకృష్ణాపూర్:

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలో అఖిల భారత దళిత హక్కుల నాయకులు రెండవ జాతీయ మహాసభల విజయవంతం కొరకు గురువారం ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య సమక్షంలో విరాళాల సేకరణ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులకు ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ,న్యాయం కొరకు, కుల వివక్షత, కుల నిర్మూలన కొరకు, ఎస్సీ సబ్ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధుల దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ,దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహించుటకు, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి జనవరి 5,6,7 తేదీలలో హైదరాబాదులో జరుగు రెండవ జాతీయ మహాసభలకు దేశవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారు.ఈ మహాసభల విజయవంతం కొరకు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న,మారపల్లి రవి, పిఎస్ఎం రాష్ట్ర సభ్యులు మామిడి గోపి,ఏఐవైఎఫ్ సభ్యులు మొగిలి లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

తెలుగుదేశం బలోపేతమే లక్ష్యం

-గ్రామ గ్రామాన వంద శాతం సభ్యత్వ నమోదు

-జిల్లా నేత పుచ్చకాయల సత్యనారాయణ

టిమీడియా, డిసెంబర్ 26, కామేపల్లి :

టిడిపి సభ్యత్వం నమోదుతో రూ.5 లక్షల ప్రమాద బీమాతో పాటు పలు రాయితీలు లభిస్తాయని తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లానేత పుచ్చకాయల సత్యనారాయణ తెలిపారు.గురు వారం కొత్తలింగాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని ప్రసంగించారు.టిడిపి సభ్యత్వం ఉంటేనే సమాజంలో మంచి గౌరవం ఉంటుందని అన్నారు. అభివృద్ధి,సంక్షేమం టిడిపి తోనే సాధ్యం తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.టిడిపి కార్యకర్తలు పదిలంగా ఉన్నారని,ప్రతి గ్రామంలో టిడిపి సభ్యత్వం నమోదు చేసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు.టిడిపి పార్టీ సభ్యత్వం కొరకు రూ.100 లు చెల్లించిన వారికి రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల టిడిపి నేతలు పుచ్చకాయల రామకృష్ణ,తుమ్మలపల్లి వీరయ్య, తోటకూరి ఉపేందర్ రావు,చెరుకు మల్ల నరసింహారావు,తిప్పారపు సుందరావు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ హెూటల్ ను ప్రారంభించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , ఆదిత్య రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 26, వనపర్తి బ్యూరో :

వనపర్తి మార్కెట్ యార్డ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్యాల ఎత్తం పెద్ద కోటయ్య బాలాజీ హెూటల్ ని ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , వనపర్తి నియోజకవర్గం యువ నాయకుడు, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగింది. హెూటల్లో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని హెూటల్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరించాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకోవడం జరిగింది. హెూటల్ నాణ్యమైన ఆహార పదార్థాలను వాడి కస్టమర్ల ఆరోగ్యాన్ని కాపాడాలని కోటయ్యకి సూచించారు. ఎత్తం కోటయ్యని వారి కుమారుడు ఎత్తం రాజును , మనవడు వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు చరణ్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య. వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్, గోపాల్పేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శశికాంత్, వనపర్తి యూత్ కాంగ్రెస్ నాయకులు బాబా,వనపర్తి మాజీ వైస్ ఎంపీపీ సురేష్ గౌడ

చిన్నారియశ్విత ని ఆశీర్వదించిన

-ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 26, వనపర్తి బ్యూరో :
పెద్దమందడి గ్రామ మాజీ సర్పంచ్ వాకిటి శ్రీనివాసులు కొడుకు రాకేష్ %డ% పుష్పలత ల కూతురు యశ్విత మొదటి పుట్టినరోజు వేడుక బుధవారం జరిగింది. అనివార్య కారణాల చేత రాలేకపోయినా వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి గురువారం వారి ఇంటి దగ్గరికి వెళ్లి యశ్విత ను అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. కుటుంబ సభ్యులతో సరదాగా మాట్లాడుతూ కాసేపు గడపడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దమందడి మాజీ సర్పంచ్ వాకిటి శ్రీనివాసులు, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, గోపాల్ పేట్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శశికాంత్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.

ఎయిర్‌టెల్ సేవల్లో అంతరాయం

అసహనం వ్యక్తం చేస్తున్న యూజర్లు

టీ మీడియా, డిసెంబర్ 26,ఢిల్లీ:
టెలికాం దిగ్గజం ఎయిర్?టెల్ సేవలకు అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఎయిర్?టెల్ నెట్?వర్క్? మొబైల్, బ్రాడ్?బ్యాండ్ సేవలు ఒక్కసారిగా పడిపోయాయి. దీంతో వేలాదిమంది వినియోగదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో ఎయిర్?టెల్ సేవల్లో అంతరాయం ఏర్పడిందని 2,800కి పైగా నివేదికలను %ణశీషఅనవ్వవషిశీతీ.అఅ% చూపించింది.దేశంలో రెండో అతిపెద్ద టెలికాం సర్వీస్ ప్రొవైడర్ అయిన ఎయిర్‌టెల్ నేడు నెట్‌వర్క్ సమస్యలను ఎదుర్కొంటోంది. నెట్?వర్క్ డౌన్ కారణంగా గందరగోళం నెలకొంది. దీంతో వేలాది మంది ఎయిర్‌టెల్ వినియోగదారులు కనెక్టివిటీ సమస్యలను ఎదుర్కొంటున్నారు. కాల్స్ చేయలేకపోతున్నామని, ఇంటర్నెట్? యాక్సెస్ పొందలేకపోతున్నామని సోషల్ మీడియా ప్లాట్?ఫారమ్ '%శ%' వేదికగా ఫిర్యాదు చేశారు. మరికొంతమంది ఎయిర్‌టెల్ సిమ్‌లో నడుస్తున్న వారి డివైజ్ చాలా కాలంగా 'నో నెట్‌వర్క్' అని చూపిస్తుందని అసహనాన్ని వ్యక్తం చేశారు.డౌన్?డెటెక్టర్ సమాచారం ప్రకారం.. దేశవ్యాప్తంగా 2,800 మందికి పైగా ఎయిర్?టెల్ వినియోగదారులు నెట్?వర్క్ ఔటేజ్ సమస్యను ఎదుర్కొంటున్నారు. వీరిలో 47శాతం మంది వినియోగదారులు మొబైల్ ఇంటర్నెట్ పనిచేయడం లేదని ఫిర్యాదు చేశారు. అయితే 30 శాతం మంది మాత్రం మొత్తం బ్లాక్‌అవుట్‌ని నివేదించారు. 23శాతం మంది వినియోగదారులు మొబైల్ సిగ్నల్ గురించి ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియా ప్లాట్?ఫారమ్ '%శ%'లో చేసిన పోస్ట్?ల ప్రకారం.. ఎయిర్‌టెల్ అంతరాయం గుజరాత్‌లోని వినియోగదారులను ఎక్కువగా ప్రభావితం చేసింది.అహ్మదాబాద్?లో యూజర్లు కూడా పెద్ద ఎత్తున ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఓ వినియోగదారుడు '%శ%' లో చేసిన పోస్ట్?లో తనతో పాటు ఎవరైనా ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌తో సమస్యలను ఎదుర్కొంటున్నారా అని అడిగారు. దీనిపై స్పందించిన కొంతమంది ఎయిర్‌టెల్ కస్టమర్లు తమకు కూడా నెట్‌వర్క్ లభించడం లేదని కామెంట్లు పెట్టారు. మరో వినియోగదారుడు ఎయిర్‌టెల్ బ్రాడ్‌బ్యాండ్, మొబైల్ సేవలు డౌన్‌లో ఉన్నాయని, తన డివైజ్?లలో నెట్‌వర్క్ లేదని బదులిచ్చారు. అయితే దీనిపై ఎయిర్‌టెల్ మాత్రం ఇంతవరకూ స్పందించలేదు. నెట్?వర్క్ డౌన్? సమస్యకు గల కారణాలపై ఎలాంటి ప్రకటనా చేయలేదు.

ప్రజాదర్బార్ వినతులను జగన్ ఎలా పరిష్కరిస్తారు

-ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

టీ.మీడియా, డిసెంబర్26,విజయవాడ:
అసెంబ్లీకి డుమ్మా కొడుతున్న జగన్‌రెడ్డి ప్రజాదర్బార్ పేరిట స్వీకరించిన వినతులను ఎలా పరిష్కరిస్తారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రశ్నించారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా జగన్ సొంత నిధులతో ఏమైనా సమస్యలు తీరుస్తారా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండానే మైక్ సరిగా ఇవ్వరంటూ అడ్డగోలుగా మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. ఏ హోదా ఉందని వైఎస్సార్సీపీ ఎంపీలు లోక్‌సభకు, రాజ్యసభకు వెళుతున్నారో చెప్పాలని మండిపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అసలు వేదికైన అసెంబ్లీని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు వినియోగించుకోట్లేదని విమర్శించారు.విజయవాడలో వంగవీటి మోహన్ రంగా వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. 11 మందికి ఓటేసి గెలిపించిన ప్రజలపై కూడా జగన్ దాడి చేస్తున్నాడని యార్లగడ్డ మండిపడ్డారు. అసెంబ్లీని చూడకుండానే ఐదేళ్లు గడిచిపోతాయేమో అని ఆ 11మంది వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు మదనపడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి, శాసనసభను అవమానించటం రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేదని అన్నారు. ప్రజలు ప్రతిపక్షహోదా ఇవ్వకపోతే దానికి తామేం చేయాలని ప్రశ్నించారు. జగన్ శాసనసభనే అవమానిస్తున్నాడని ప్రజలంతా చర్చించుకుంటున్నారని యార్లగడ్డ వెంకట్రావు అన్నారు.ప్రతిపక్ష హోదా ఉంటేనే అసెంబ్లీకి వస్తారా: 1994లో కాంగ్రెస్?కు ప్రతిపక్ష హోదా లేనప్పటికీ అప్పటి ప్రజాప్రతినిధులు శాసనసభకు వచ్చారని యార్లగడ్డ గుర్తు చేశారు. శాసనమండలికి వైఎస్సార్సీపీ సభ్యులు ఎందుకు వెళ్తున్నారని, రాజ్యసభలో, లోక్?సభలో వైఎస్సార్సీపీకి ప్రతిపక్ష హోదా లేనప్పటికీ అక్కడికి ఎందుకు వెళ్తున్నారని యార్లగడ్డ నిలదీశారు. చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా తీసివేయడానికీ అప్పటి సీఎంగా ఉన్న జగన్ సర్వశక్తులు ఒడ్డారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని చెప్పారు.జగన్ తీరుతో వారి పార్టీ సభ్యులు కూడా బాధపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బూతులు తిట్టే వారికీ మంత్రి పదవులు ఇస్తే ప్రజలు తిరస్కరించారని, అందుకు ప్రజలను నిందిస్తారా అని యార్లగడ్డ మండిపడ్డారు. 1955 నుంచి ఇప్పటివరకు తక్కువ అభివృద్ధి జరిగింది జగన్ ప్రభుత్వంలో కాదా అని ప్రశ్నించారు. భాషపై కూడా దాడి చేసిన ప్రభుత్వం అని విమర్శించారు. 11 మంది శాసనసభ్యులు ఉంటే ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తారని ప్రశ్నించారు

మీ ఫోన్ నుంచే మీ సేవ" సెంటర్ పనులు

లాగిన్? ఐడీ ఇలా పొందండి
- కేంద్రానికి వెళ్లకుండా పలు సేవలు
టీ.మీడియా, డిసెంబర్26, హైదరాబాద్ బ్యూరో :
విద్యార్థులు, పౌరులు, రైతులు ఎవరైనా సరే.. ఏదైనా సర్టిఫికెట్? కావాలంటే దగ్గరలోని "మీ సేవ" కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సిందే. అయితే.. అంత దూరం వెళ్లాల్సిన పని లేకుండా.. కేవలం ఇంట్లో ఉండే మొబైల్?? లేదా కంప్యూటర్? ద్వారా సులభంగా పలు దరఖాస్తులు చేసుకోవచ్చు. మరి, అది ఎలా సాధ్యమవుతుంది? ఎలాంటి సేవలు పొందవచ్చు? అనే వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం..సిటిజన్? లాగిన్? ఐడీ : గతంలో మీ సేవ ఆపరేటర్లకు మాత్రమే లాగిన్? ఐడీలు ఉండేవి. అంటే.. ఆ సెంటర్ల నిర్వాహకులు మాత్రమే ఆ సేవలు అందించే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు ఆ అవసరం లేదు. "మీ సేవ" ద్వారా కావాల్సిన పనులు చేసుకునేందుకు అందరికీ అవకాశం కల్పించారు. అదే.. "సిటిజన్ లాగిన్". ఈ లాగిన్? ఐడీ ద్వారా చాలా వరకు పనులు ఇంట్లో నుంచే చేసుకోవచ్చు. ఆ ఐడీ ఎలా పొందాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా తెలంగాణ మీ సేవ అధికారక వెబ్?సైట్?ను ఓపెన్చేయాలి. %ష్ట్రజూం://ఎవవంవఙ్ఖ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ/ఎవవంవఙు/స్త్రశీఎవ.ష్ట్రఎ%హెూమ్? పేజీలో కుడివైపున కనిపించే %ూశీస్త్రఱఅ% కాలమ్?లో %చీవష ఖంవతీ% ఆప్షన్?పై క్లిక్? చేయాలి.అప్పుడు మీకు స్క్రీన్? మీద రిజిస్ట్రేషన్? ఫారమ్? కనిపిస్తుంది. అందులో మొబైల్? నెంబర్?, పాస్?వర్డ్?, పేరు, ఈమెయిల్?, అడ్రస్? సహా తదితర వివరాలు ఎంటర్? చేసి %ూబఎఎఱ% ఆప్షన్?పై క్లిక్? చేయాలి.అప్పుడు మీ రిజిస్టర్డ్? మొబైల్? నెంబర్?కు ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్? చేసి %ూబఎఎఱ% చేస్తే మీ రిజిస్ట్రేషన్? పూర్తవుతుంది. మీ లాగిన్? వివరాలు సేవ్? చేసుకోవాలి.ఇప్పుడు ఈ లాగిన్? ఐడీ ఉపయోగించి మీకు కావాల్సిన సేవలు పొందాలి.

ఎలా లాగిన్? కావాలంటే
ముందుగాతెలంగాణ మీసేవఅధికారకవెబ్సైట్ను ఓపెన్చేయాలి. %ష్ట్రజూం://ఎవవంవఙ్ఖ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ/ఎవవంవఙు/స్త్రశీఎవ.ష్ట్రఎ%హెూమ్? పేజీలో కుడివైపున కనిపించే %ూశీస్త్రఱఅ% కాలమ్?లో రిజిస్ట్రేషన్? సమయంలో మీరు ఎంటర్? చేసిన మొబైల్? నెంబర్?, క్రియేట్? చేసుకున్న పాస్?వర్డ్? ఎంటర్? చేసి %ూశీస్త్రఱఅ% ఆప్షన్?పై క్లిక్? చేయాలి.మీ రిజిస్టర్డ్? మొబైల్? నెంబర్?కు ఓటీపీ వస్తుంది.దానిని ఎంటర్? చేసి సబ్మిట్? చేస్తే స్క్రీన్? మీద పలు రకాల సేవలు కనిపిస్తాయి.అందులో మీకు కావాల్సిన సేవలు మీద క్లిక్? చేసి అప్లై చేసుకోవచ్చు.

లాగిన్? ఐడీ పొందిన తర్వాత లభించే సేవలు:
టిఎస్ ఆర్ టి ఎ,రెవెన్యూ,జీహెచ్?ఎంసీ,సీడీఎంఏ,టీజీఎస్పీడీసీఎల్?,గ్రామీణాభివృద్ధికి సంబంధించిన సేవలు.పోలీసు శాఖకు సంబంధించిన సేవలు.విద్యకు సంబంధించిన సేవలు సహా పలు ఇతర సేవలు కూడా లభిస్తాయి.

క్రెడిట్ కార్డ్ హెూల్డర్స్‌కు షాక్

బకాయిలపై 30శాతానికి పైగా వడ్డీ
టీ మీడియా, డిసెంబర్ 26,ఢిల్లీ: :
క్రెడిట్ కార్డు బకాయిలపై బ్యాంకులు 30శాతానికి పైగా వడ్డీ వసూలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 16ఏళ్ల నాటి జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్–తీర్పును పక్కన పెట్టింది. ఈ మేరకు విచారణ జరిపిన జస్టిస్ బేలా ఎమ్ త్రివేది, జస్టిస్ సతీశ్? చంద్ర శర్మ ధర్మాసనం – ఇచ్చిన తీర్పు చట్టువిరుద్ధం అని గురువారం తేల్చిచెప్పింది. అది రిజర్వ్? బ్యాంక్ ఆఫ్ ఇండియా–ఆర్?బీఐ అధికారాల్లో జోక్యం చేసుకోవడమే అని పేర్కొంది. అంతేకాకుండా ఆ తీర్పు బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్–1949 ఉద్దేశానికి విరుద్ధం అని చెప్పింది.

ఆ అధికారం లేదు
క్రెడిట్? కార్డు హెూల్డర్లను మోసం చేయడానికి బ్యాంకులు ఎలాంటి తప్పుడు సమాచారం ఇవ్వలేదని ధర్మాసనం అభిప్రాయపడింది. అంతేకాకుండా బ్యాంకులు, క్రెడిట్ కార్డు హెూల్డర్ల మధ్య కుదిరిన ఒప్పందం నిబంధనలను తిరిగి రాయడానికి ఎన్ సి డి ఆర్ సి కి ఎలాంటి అధికార పరిధి లేదని స్పష్టం చేసింది. ఏకపక్షంగా ఆధిపత్యం చెలాయించే లేదా అన్యాయమైన నిబంధనలు ఉన్న ఒప్పందాలను పక్కన పెట్టే, వాటిపై నిర్ణయం తీసుకునే అధికారం మాత్రమే %చీజణక్మజ%కి ఉందని తెలిపింది. అయితే విధించే వడ్డీ రేటు, ఆర్?బీఐ ఆదేశాల గురించి ఎప్పటికప్పుడు బ్యాంకులు క్రెడిట్ కార్డు హెూల్డర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపింది. వడ్డీ విధింపు

అన్యాయంగా, ఏకపక్షంగా ఉండకూడదని స్పష్టం చేసింది.

బ్యాంకులు అలా చేయాలి
సరైన సమయంలో పేమెంట్లు పూర్తి చేయడం, ఆలస్య రుసుం వంటి బాధ్యతలు, హక్కుల గురించి క్రెడిట్ కార్డు హెూల్డర్లకు బ్యాంకులు అవగాహన కలిగించాలని ధర్మాసనం సూచించింది. క్రెడిట్ కార్డ్ సదుపాయాన్ని పొందే సమయంలో, వడ్డీ రేటుతో సహా అత్యంత ముఖ్యమైన నిబంధనలు, షరతుల గురించి వినియోగదారులకు స్పష్టంగా తెలిసేలా బ్యాంకులు చూడాలని తెలిపింది. సంబంధిత బ్యాంకులు జారీ చేసిన నిబంధనలు, షరతులకు కట్టుబడి ఉండటానికి కస్టమర్లు అంగీకరించాలని సూచించింది. క్రెడిట్ కార్డు నిబంధనలు ఫిర్యాదుదారులకు తెలిసిన తర్వాత లేదా క్రెడిట్ కార్డు జారీకి ముందు బ్యాంకులు ఆ వివరాలను వెల్లడించిన తర్వాత– వడ్డీ రేటు సహా ఆ నిబంధనలను పునఃపరిశీలించలేదని స్పష్టం చేసింది.అయితే, ఈ కేసులో ఆర్?బీఐ జారీ చేసిన పాలసీ ఆదేశాలకు విరుద్ధంగా ఏ బ్యాంకు కూడా ప్రవర్తించిందనటానికి ఎలాంటి ఆధారాలు లేవని తెలిపింది. అంతేకాకుండా బ్యాంకులు విధించిన అధిక వడ్డీ రేటుపై అభ్యంతరాల గురించి బాధిత వర్గం ఆర్?బీఐని సంప్రదించలేదని తమ దృష్టికి వచ్చినట్లు పేర్కొంది.**ఏమిటీ కేసు?**
క్రెడిట్ కార్డు బిల్స్ ఆలస్య చెల్లింపులపై వార్షికంగా 30 శాతానికి మించి వడ్డీ వసూలు చేయరాదని ఎన్‌సీఈడీఆర్‌సీ 2008లో తీర్పు వెలువరించింది. ఆలస్య చెల్లింపులపై బ్యాంకులు 36 నుంచి 49 శాతం మేర వడ్డీ వసూలు చేస్తుండడంపై ఆవాజ్ ఫౌండేషన్ వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించడం వల్ల ఈ తీర్పు వెలువడింది. దీనిపై సిటీ బ్యాంక్, అమెరికన్ ఎక్స్?ప్రెస్, హెచ్?ఎస్?బీసీ, స్టాండర్డ్? చార్టర్డ్? వంటి కొన్ని బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. తొలుత స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు 2009లో ఎన్?సీఈడీఆర్?సీ తీర్పును నిలిపివేసింది. దాదాపు 16 ఏళ్ల తర్వాత ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెడుతూ కమిషన్ ఆదేశాలను పక్కన పెట్టింది. క్రెడిట్ కార్డు బకాయిలపై బ్యాంకులు 30శాతానికి పైగా వడ్డీ విధించవచ్చని తీర్పునిచ్చింది.

39 శాతం ముగిసిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే

-సొంత స్థలం వారిలో ఎక్కువ మందిపెంకుఇల్లు

- సంక్రాంతి పండగలోపు పూర్తయ్యేలా కసరత్తు

టీ.మీడియా, డిసెంబర్26, హైదరాబాద్ బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపికలో భాగంగా యాప్? సర్వే నిర్వహిస్తున్న విషయం తెలిసింది. అయితే సొంత స్థలం ఉన్నవారిలో ఎక్కువగా పెంకుటిళ్లలో ఉంటున్న దరఖాస్తుదారులే ఉన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80.54 లక్షల దరఖాస్తులొచ్చాయి. ఆయా దరఖాస్తుదారుల ఇంటికి సర్వేయర్లు వెళ్తుండగా ఇప్పటివరకు 31.58 లక్షల మంది దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి ఇందిరమ్మ ఇళ్ల యాప్? ద్వారా సర్వే చేశారు. ఇందులో సుమారు 9.19 లక్షల మందికి సొంత స్థలాలున్నట్లు గుర్తించారు. అయితే వారిలో దాదాపు 2.35 లక్షల మంది పెంకుటిళ్లలో ఉంటున్నారు.2.17 లక్షల మంది సిమెంట్ రేకుల ఇళ్లలో, 1.86 లక్షల మంది జీఐ రేకుల ఇళ్లలో ఉంటున్నారు. శ్లాబ్ గృహాల్లో 1.22 లక్షల మంది నివాసం ఉంటున్నారు. 69,182 మంది మట్టి మిద్దెల్లో, ప్లాస్టిక్ కవర్లు/టార్పాలిన్లతో కప్పిన ఇళ్లలో 41,971 మంది ఉంటున్నారు. ఏర్పాటు చేసుకున్న గుడిసెల్లో 34,576 మంది ఉంటుండగా 12,765 మంది పెంకులు పగిలిపోవడంతో టార్పాలిన్ కవర్లు కప్పిన ఇళ్లలో ఉంటున్నట్లు వెల్లడైంది. తొలి దశలో సొంతస్థలాలు ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సర్వేలో గుర్తించిన పెంకుటిళ్లు, గుడిసెళ్లు, మట్టిమిద్దెలో ఉంటున్న దరఖాస్తుదారులకు.. అందులోనూ దివ్యాంగులు, వితంతువులను ప్రాధాన్యక్రమంలో గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నారు.

మహబూబాబాద్ జిల్లాలో 59 శాతం పూర్తి రాష్ట్రంలో మొదటి విడతలో భాగంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనుండడంతో పట్టణాల్లో, గ్రామాల్లో అందరి చూపు యాప్? సర్వేపైనే ఉంటోంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సంక్రాంతిలోపు 100% పూర్తి చేయాలనే లక్ష్యంతో సర్వేయర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతున్నారు. కానీ కొన్ని జిల్లాల్లో వేగంగా మరికొన్ని జిల్లాల్లో నత్తనడకగా సర్వే సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 39% పూర్తి కాగా ఎక్కువగా మహబూబాబాద్ జిల్లాలో 59% పూర్తయింది. జనగామ, జగిత్యాల యాదాద్రి–భువనగిరి జిల్లాల్లో 58% ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరిగింది. జయశంకర్ భూపాలపల్లి,

హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో 30 శాతంలోపే యాప్‌లో లబ్ధిదారుల వివరాలను నమోదు చేశారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వే అతి తక్కువగా జీహెచ్‌ఎంసీలో 7% మాత్రమే జరిగింది. నగరంలోని ప్రజాపాలన దరఖాస్తులు 10.70 లక్షలు రాగా ఇప్పటివరకు 74,380 మంది దరఖాస్తుదారుల ఇళ్లల్లో సర్వేయర్లు సర్వే చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియను వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాలకు పీడీలను నియమించింది. వీరంతా నెమ్మదిగా సర్వే సాగుతున్న జిల్లాలపై దృష్టి సారిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే, గ్రామసభలు, లబ్ధిదారుల ఎంపికపై రెండు, మూడు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశాలు ఉన్నాయి.

బెనిఫిట్ షో, టికెట్ ధరలు చిన్న విషయాలు

- సినీ ఇంటర్నేషనల్ హబ్‌గా హైదరాబాద్ లక్ష్యం

-ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు

టీ.మీడియా, డిసెంబర్26, హైదరాబాద్:
తెలుగు సినిమాను ప్రపంచస్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అనంతరం దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. సీఎంతో వీరు చర్చించిన విషయాలను వెల్లడించారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధే ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు సీఎం రేవంత్ రెడ్డి తమకు కొన్ని విషయాల్లో దిశా నిర్దేశం చేశారని అన్నారు. సినీ పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య దూరం ఏర్పడిందనే ప్రచారం కేవలం అపోహ మాత్రమేనని అన్నారు. త్వరలోనే మరోసారి సీఎంతో భేటీ అవుతామని దిల్?రాజు చెప్పారు.తెలుగు సినీ పరిశ్రమ పట్ల తనకు ఉన్న విజన్‌ను సీఎం రేవంత్ రెడ్డి తమతో పంచుకున్నారని దిల్?రాజు తెలిపారు. తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం, సినీ పరిశ్రమ కలిసి పనిచేయాలనే దానిపై చర్చించారని వెల్లడించారు. అందుకు అనుగుణంగా అందరం కలిసి వర్క్ చేస్తామని చెప్పారు. ఇండియన్ సినిమా వాళ్లే కాకుండా హాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌లో షఉటింగ్స్ చేసుకునేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి అనే అంశంపై చర్చించారని అన్నారు. దానిపై చిత్రపరిశ్రమ మొత్తం మరోసారి చర్చించుకుని ఎఫ్‌డీసీ ద్వారా సీఎం సలహాలు,

సూచనలు ఇస్తామని అన్నారు.చిత్రపరిశ్రమను అభివృద్ధి చేయడమే తమ అజెండా: హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తామని దిల్?రాజు అన్నారు. డ్రగ్స్ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తామని వెల్లడించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా తాను బాధ్యతలు తీసుకుని వారం రోజులు అయిందని యూఎస్ వెళ్లి రాగానే సీఎంని కలిశానని తెలిపారు. సినీ ఇండస్ట్రీ అభివృద్ధి మాత్రమే ఇక్కడ ముఖ్యమని బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు అనేది చిన్న విషయమని అన్నారు. ఇంటర్నేషనల్‌గా తెలుగు చిత్రపరిశ్రమను అభివృద్ధి చేయడం అనేది తమ అజెండా అని అన్నారు. సినీ పరిశ్రమ, ప్రభుత్వానికి మధ్యవర్తిగా కమిటీలో సినీ పరిశ్రమతో పాటు మంత్రులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. 15 రోజుల్లో ఈ కమిటీ ఓ నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి అందిస్తుందని దిల్‌రాజు వివరించారు.

ముసురులో జంట నగరాలు

అమీర్‌పేట్, బోరబండ, కూకట్‌పల్లి, బాచుపల్లి, తార్నాక, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్, తదితర ప్రాంతాల్లో కురి%ఎ%న వర్షంతో బయటికి వచ్చిన నగరవాసులు తడిసిముద్దయ్యారు.వర్షం, ముసురుతో నగరంలో చలి తీవ్రత కూడా భారీగా పెరిగింది. దీంతో జనం తమ నివాసాలకే పరిమితమవుతున్నారు..ఉదయం హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో మంచుతెరలతో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించింది.అల్వాల్, చిలకలగూడ, జవహర్ నగర్ ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది. రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వర్షం కురిసింది. అటు యాదాద్రిలోనూ రోజంతా తేలికపాటిజల్లులు కురుస్తూనే ఉన్నాయి.హైదరాబాద్ నగరంలో బుధవారం రాత్రి కూడా పలు చోట్ల వాన పడింది. మరోవైపు, బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావం తెలంగాణ రాష్ట్రంపైనా కనిపిస్తోంది. ఉత్తర, ఈశాన్య గాలుల ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయని హైదారాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.ఇది ఇలావుండగా, బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం క్రమంగా బలహీనపడుతోందని విశాఖపట్నం వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడనం బలహీనంగా మారిందని పేర్కొంది. దీని ప్రభావంతో 1.5 కిలో మీటర్ల మేర ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు తెలిపింది. అల్పపీడన ప్రభావంతో తీరం వెంబడి గంటకు 65 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇప్పటికే ఏపీలోని అన్ని పోర్టుల వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించింది. వచ్చే 24 గంటల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది

రాజన్న హుండీలో నగదు చోరీ..

పర్యవేక్షణ, నామమాత్రంగానే నిర్వర్తిస్తున్నారని పట్టణ ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా భక్తుల చేత పూజలను అందుకుంటున్న రాజన్న క్షేత్రానికి ఐఏఎస్ క్యాడర్ గల ఐఏఎస్ ను ఈ దేవాలయానికి అధికారిగా నియమించాలని భక్తులు, పట్టణ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

8న ఏపీకి

ఇదిలా ఉంటే వాస్తవానికి ప్రధాని మోదీ నవంబర్‌లోనే రాష్ట్ర పర్యటనకు వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. దాని కోసం నవంబర్‌లో షెడ్యూల్ కూడా ఫిక్స్ అయింది.కానీ అప్పుడు తుపాను రావడంతో ఆయన పర్యటన రద్దయింది. ఆ తర్వాత నవంబర్ 29కి వాయిదా పడింది. అప్పటికీ తుపాను ప్రభావం ఉండటంతో రెండోసారి కూడా వాయిదా పడింది. ఇప్పుడు మళ్లీ జనవరి 8న ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది.

కామారెడ్డి జిల్లాలో

చేరుకున్నారు. బుధవారం రాత్రి 11 గంటల సమయంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేటకు చెందిన నిఖిల్ మొబైల్? ఫోన్లు దొరకగా భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన కారు, పాదరక్షలు కనిపించాయి. దీంతో గాలింపు చర్యలు చేపట్టగా మహిళ కానిస్టేబుల్ శ్రుతి, నిఖిల్ మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎస్సై సాయికుమార్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టగా ఉదయం ఆయన మృతదేహం లభ్యమైంది.ఎస్సై సాయికుమార్ గతంలో బీబీపేట పోలీసు స్టేషన్?లో విధులు నిర్వహించారు. అక్కడే కానిస్టేబుల్?గా శృతి కూడా విధులు నిర్వహిస్తున్నారు. బీబీపేటకు చెందిన నిఖిల్ సొసైటీలో ఆపరేటర్?గా పని